# Telugu Association of San Antonio (TASA)

శానాన్‌టోనియో తెలుగు సంఘము — తెలుగు వార్త

మా తెలుగు తల్లికి మల్లె పూదండ

## Telugu Vaartha — January 2005

### ముందుమాట

శానాన్‌టోనియో తెలుగువారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ నెల 29వ తేదీన తాసా సంక్రాంతి వేడుకల కార్యక్రమము నిర్వహించబోతున్నది. ఇది తాసా నూతన కార్యవర్గము క్రొత్త సంవత్సరములో నిర్వహించబోతున్న మొదటి కార్యక్రమము. మీ అందరి ఆశీస్సులతో, ప్రోత్సాహముతో, మరియు అండదండలతో "తాసా" నూతన కార్యవర్గము ముందు ముందు మీకు ఇంకా ఆనందము చేకూర్చే ఎన్నో కార్యక్రమాలు అందచేసే ప్రయత్నములో ఉంది. ఈకార్యక్రమాలన్నిటికీ మీ అందరి సహకార, ప్రోద్బలం ఉండాలని మా కోరిక. 2004వ సంవత్సరము లో ప్రపంచంలో చాలా సాధక బాధకాలు, యుద్ధాలు, ప్రకృతి విళయతాండవాలు చూసాము. ఎన్నో ప్రభుత్వాలు మారాయి. మన రాష్ట్రములో, కేంద్రములో ప్రభుత్వం చేతులు మారింది. ఇక్కడ అమెరికాలో జార్జ్ బుష్ మళ్ళీ రెండవసారి ఎన్నికయినారు. ఈ మార్పులు ప్రపంచ శాంతికి, సగటు మానవుని జీవితములో సరియైన మార్పు తీసుకురావటానికి తోడ్పడతాయని ఆశిద్దాము. నూతన సంవత్సరము అందరికీ అంతా ఆనందాన్నే కలుగచేయాలని కోరుతూ సభ్యులందరకూ తాసా శుభాకాంక్షలు అందజేస్తున్నాము. మన భారతదేశం ప్రగతి పథములో పయనించి, అన్ని రంగాలలో ముందుకొస్తుందని కోరుకుందాము. తెలుగు వారంతా ఒకటిగా వుండి మన రాష్ట్రము భువిలో వెలుగు తెస్తుందని ఆశిద్దాము.

..........సర్వేజనా సుఖినోభవంతు.

**Visit our website: www.tasatexas.org. for information on future program details and community information. E-mail: info@tasatexas.org**

**All donations to TASA are tax-exempted. Our Non-profit Tax ID number is: 36-4528443.**

### తెలుగు జాతి – కవిత – చంద్రుపట్ల తిరుపతి రెడ్డి

తెలుగు జాతి మనదీ
భువిలో
వెలుగు జాతి మనదీ.

నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడలు
మహా భారతం తెలుగున రాసి
ఆది కవులుగా నిలిచిరి మనకై....తెలుగు ...

కృష్ణరాయని కీర్తి నిలుపగా
అష్టదిగ్గజము లండనుండగా
తెలుగు లెస్సయని చాటెను మనకై....తెలుగు ...

అన్నమాచార్యులు, త్యాగయ్య, క్షేత్రయ
తెలుగు పదమ్ముల తీయదనంతో
సంగీత కృతులను కూర్చిరి మనకై....తెలుగు ...

కొత్తతరాన్నే సంస్కరించగా
సంఘంలో పలు మార్పులు చేసెను
వీరేశలింగం పంతులు మనకై....తెలుగు ...

టంగుటూరి, అల్లూరి మహాత్ములు
వేరు, వేరు పంథాలు త్రొక్కుతూ
స్వతంత్ర సమరం సలిపిరి మనకై....తెలుగు ...

ఒక్క భాషకు ఒక్క రాష్ట్రమని
ఆంధ్రప్రదేశం అవతరించగా
పొట్టిశ్రీరాములు పోరెను మనకై....తెలుగు ...

ఎందరెందరో మహానుభావులు
అవతరించి ఇల తెలుగు బిడ్డలయి
చూపినారు ఈ దారులు మనకై....తెలుగు ...

ఉత్తర దక్షిణ తూర్పు పడమరా
లలిత కళలలో శాస్త్ర రంగమున
ఊహల కందని శిఖరాలంటిన
మహా ప్రగతి మనదీ
కాంతితో
వెలుగు జ్యోతి మనదీ....తెలుగు....

**14 వ టెక్సాస్ తెలుగు సాహిత్య సదస్సు శానాన్‌టోనియోలో మార్చి 19 న జరుగబోవుచున్నది. తెలుగువారందరూ ఈకార్యక్రమానికి విచ్చేసి విజయవంతము చేయవలసినదిగా మనవి.**

**తాసా వారి శ్రీ పార్థివనామ సంవత్సర ఉగాది వేడుకలు – ఏప్రిల్ 9, 2005**

This newsletter is sponsored by VK Orthodontics
Dr. Saritha Chary-Reddy, DDS, Ph.D.
**Specialty: Orthodontics & Dentofacial Orthopedics for Children - Adolescents and Adults**

# Telugu Association of San Antonio [TASA]

శానాంటోనియో తెలుగుసంఘ
కార్యవర్గ సభ్యుల వివరాలు



**Contact Information for Executive Committee**

**<u>President:</u> Raj Goud (690-9966); <u>Vice President:</u> Venkatesh Adivi (408-1888); <u>Treasurer:</u> Sreeram Padala (541-9414); <u>Secretaries:</u>Murthy Patamalla (497-1333); Madhavrao Govindaraju (690-3826)**

**<u>Members:</u> Ravi Botla (493-4390); Rajeshwar Rao Tekmal (372-9452): Saikumar Pothana (240-1599); Srinivas Reddy Naini (497-5666):Chandrashekhar Reddy Meka (273-1982)**

Did you know that there are 238 engineering colleges in Andhra Pradesh alone, whereas the number of engineering colleges in USA is only 250.
- Telugu Times

**The new World Junior Chess Champion is Hari Krishna from Pattipadu village in Krishna District.**




## శానాన్ టోనియో తెలుగు వారి గర్వకారణము-
## శ్రీ పెమ్మరాజు నరసింహారావుగారు

TASA congratulates Dr. Pemmaraju Narasimha Rao garu on being inducted into San Antonio's Science and Technology Hall of Fame. TASA is proud to recognize the laurels brought by Sri P.N. Rao garu to the Telugu/Indian community in San Antonio. TASA honored Sri P. N. Rao garu and Smt. Rani Rao garu at the last Ugadi function held on March 27, 2004 and awarded the first "TASA Person of the Year" award. We reproduce excerpts from the article published in India Herald and Sandesh.

Pemmaraju N. Rao, Ph.D., Senior Scientist and Chairman of Organic Chemistry at the Southwest Research Foundation for Biomedical Research (SFBR), has been inducted into San Antonio's Science and Technology Hall of Fame for a career that has made a worldwide impact on the improvement of human health.

Dr. P. N. Rao garu hails from Rajamandri in A.P. He obtained his Ph.D in Organic Chemistry from Calcutta University. For more than 45 years, Dr. Rao has devoted himself to the synthesis of novel steroid hormones and other compounds, as well as to the development of innovative diagnostic immunoassay technologies. These efforts have resulted in 11 patents and three pending patents in steroid hormone synthesis and immunoassay methodologies that have had a marked impact on physician's abilities to diagnose and effectively treat reproductive disorders and various forms of cancer. Awards are not new to Dr. P.N. Rao garu. In 1995, Board of Trustees of SFBR awarded him the Maltese Cross , which is symbolic of intellectual acuity. Dr. P.N. Rao also very active in the San Antonio community. He is a Board member of Carver Community Center, Mind Science Foundation, and Advisory Board Member of Witte Museum. Dr. P.N. Rao garu may be one of the first few Indians and/or Telugu persons in San Antonio when they came in 1960. Dr. Rao participated very actively in Indian Association activities and was a chairman of HTSA. He guided Telugu community of San Antonio over these years by actively sponsoring and supporting all Telugu related activities. He also taught Telugu lessons to Balvikas children at HTSA for several years. He participated actively in Telugu Sahitya Sadassulu held in San Antonio explaining the beauty and significance of Neethi Shatakamulu.

TASA congratulates Chandana Vandanapu, Graduate Student at UTSA for obtaining an Award from the Geological Society of America for the best research paper.

TASA congratulates these four participants from San Antonio, who made it to the North-South Foundation 2004 Math/Spelling Bee Finals in Phoenix, Arizona. They are: [from left to right- Aditya Gosala [ఆదిత్య] , Harshika Avula [హర్షిక], Pavan Patamalla [పవన్], Siddarth Yarlagadda [సిద్ధార్థ]

# Telugu Association of San Antonio (TASA)

## దసరా వేడుకలు మరియు వార్షిక సమావేశ నివేదిక

తాసా ఆధ్వర్యములో దసరా వేడుకలు అక్టోబరు 9, 2004 న ఘనముగా జరిగాయి. ఆ రోజు కార్యక్రమము ప్రత్యేకత – **Anjali Center for Performing Arts, Houston** వారు సమర్పించిన నృత్యాల హరివిల్లు. శ్రీమతి రత్న పాప గారి ఆధ్వర్యములో జరిగిన ఆ కార్యక్రమము సభ్యులను ఆనందింప చేసింది. శ్రీమతి చంద్రకాంత కోర్ట్నీ గారు వారి శ్రావ్యమయిన గానముతో మరియు వారి భర్త డా. డేవిడ్ కోర్ట్నీ గారు తమ తబలా వాద్యముతో సభ్యులను ఆనందింపచేసారు. శ్రీమతి రత్న పాప గారి నృత్యం అందరినీ ఆకర్షించింది. సాంస్కృతిక కార్యక్రమము జరిగిన తరువాత సభ్యుల వార్షిక సమావేశము జరిగింది. కొన్ని చర్చల తరువాత, కార్యవర్గము ప్రతిపాదించిన సంఘచట్ట నిబంధనల మార్పులు (**Amendments to the By-Laws**) సభ్యులు మెజారిటీ తో ఆమోదించారు. ఆతరువాత క్రొత్త కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ప్రకాష్, రాజేంద్ర, మరియు పవన్‌కుమార్ గార్ల టర్మ్‌లు పూర్తయినాయి. క్రొత్త కార్యవర్గ సభ్యులుగా రాజేశ్వరరావు, సాయికుమార్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక అయినారు. కొత్త కార్యవర్గము అధ్యక్షుడిగా రాజ్ గౌడ్ ను, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్ ను, మూర్తి, మరియు మాధవరావులను కార్యదర్శులుగా, శ్రీరామ్ ను కోశాధికారిగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు రాజ్ గౌడ్ తమ నూతన కార్యవర్గాన్ని సభ్యులకు పరిచయము చేసారు. తాసా మొట్టమొదటి అధ్యక్షులయిన ప్రకాశ్ తాసా కు చేసిన సేవలను కొనియాడి, రాజ్ గౌడ్ ప్రకాశ్ కు తాసా తరపున ఒక ఫలకము బహూకరించారు. విందు భోజనముతో ఆ రోజు కార్యక్రమము ముగిసింది.

## నాల్గవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు –కొన్ని విశేషాలు – (తెలుగు టైమ్స్)

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి ఆధ్వర్యములో, న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారి ప్రోద్బలంతో, ఆటా, తానా వారి సహకారంతో అక్టోబరు 9, 10, 2004 తేదీలలో నాలుగవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు విజయవంతముగా జరిగింది. అమెరికా, కెనడాలలో అనేక నగరాల నుండి సుమారు 150 మంది పాల్గొని ఈ సాహితీ సదస్సును విజయవంతం చేసారు. ఈ సభలో శ్రీమతి కె. రామలక్ష్మి, శ్రీ జొన్నలగడ్డ రాజగోపాలరావు, రామలక్ష్మి, కళాప్రపూర్ణ డాక్టర్ అవసరాల (వింజమూరి) అనసూయాదేవి, శ్రీ గోటేటి రామారావు, శ్రీమతి సరోజా శ్రీశ్రీ పాల్గొన్నారు. ఆదికవి నన్నయ్య వేదిక పేరిట జరిగిన తొలి సాహితీ గోష్టికి అప్పాజోస్యుల సత్యనారాయణ సమావేశకర్తగా వ్యవహరించారు. తెలుగు సాహిత్యంపై కాశీనాధుని మహేశ్వరప్రసాద్, పోతన భాగవతములోని సంగీత ధార అనే అంశంపై శారదా పూర్ణ శొంఠి, పాత్రలు ప్రవేశపెట్టటములో విశ్వనాధగారి శిల్పం అనే అంశంపై అప్పాజోస్యుల సత్యనారాయణ సాధికారంగా ప్రసంగించారు. తెలుగులో చమత్కార సాహిత్యంపై ధూళిపాళ సహదేవమని తన ప్రసంగంతో సభికులను రంజింపచేసారు. ప్రసిద్ధ రచయిత్రి కె. రామలక్ష్మి 20వ శతాబ్దములో నవలా సాహిత్య పరిణామాలను కూలంకషముగా చర్చించారు. జొన్నలగడ్డ రాజగోపాలరావు–రామలక్ష్మి దంపతులు కథ రాయటంలోని మెళకువలు వివరించగా, మంచి పాఠకుడు కథ చదివేతీరును వంగూరి చిట్టెన్‌రాజు విశదీకరించారు. ఈ సదస్సుని నిర్వహించిన జననీ కృష్ణ (కన్వీనర్), భావరాజు మూర్తి, కలశపూడి శ్రీనివాసరావు, వంగూరి ఫౌండేషన్ వారు అభినందనీయులు.

### తెలుగువారంతా కలిస్తేనే తెలుగు భాషకు భవిత –

తెలుగుభాష, సంస్కృతులను సుసంపన్నం చేయటానికి ప్రవాసాంధ్రులు ముందుకు రావాలని ఆంధ్రభూమి సంపాదకులు ఎం.వి.ఆర్. శాస్త్రి పిలుపు ఇచ్చారు. తెలుగు భాష, సంస్కృతి క్రమంగా కనుమరుగవుతోందని ఆవేదన చెందడానికి బదులు వాటిని ప్రోత్సహించడానికి తమ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. అమెరికా కాలిఫోర్నియా రాష్ట్రంలో ఉన్న సిలికాన్ వేలీలో జరిగిన బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) సమర్పించిన తెలుగు వెలుగు సాహితీ సభలో ఆయన ప్రసంగించారు. – తెలుగు టైమ్స్

### సునామి బాధితుల విరాళ సేకరణ

డిసెంబరు 26న జరిగిన ప్రళయ భీభత్సము ప్రపంచాన్ని కుదిపేసింది. దాదాపు 221,000ల మంది మృతి చెందారు. మన దేశములో జరిగిన నష్టాన్ని ఇంకా అంచనా వేయలేక పోతున్నారు. తాసా సునామి బాధితులకు ఇంకా విరాళాలు సేకరిస్తోంది. స్వదేశములో దుస్థితిలో ఉన్న మన దేశీయులకు సహాయము చేయమని తాసా సభ్యులను హృదయపూర్వకముగా అర్థిస్తున్నది.

**Visit TASA Website:**

**www.tasatexas.org**

**TASA Welcomes You With Your Family And Friends To**

## Sankranthi Celebrations

**January 29, 2005 (Saturday)**

**Mahalakshmi Hall, Hindu Temple of San Antonio (HTSA), 18518 Bandera Road (Highway 16 N)**

**San Antonio, TX 78023**

**Time: 6:00 – 9:30 PM ;** Dinner: 6.30 – 7.30 PM: Cultural Program starts at 7.45 PM.

The program includes: Fancy dress competition for all telugu children; Sloka-padyalu recitation competition for children; Telugu vocabulary contest for children (5-10 and 10 and above); Light music songs (children and adults); Telugu film songs (karaoke); Dance - folk or Classical (solo or groups); Mimicry and Mono-action (teens and adults); Short plays (teens and adults)

**Please note the new time for Dinner (6.30 PM – 7.30 PM)**

**We Encourage All of You to Come (on-time), Participate, Support, and Enjoy the Program.**

Tickets for the Program: Members: $10, Non-members: $12; Students: $5
Free for all children below 12 years of age

**Visit TASA Website: WWW.TASATEXAS.ORG for more details.**

Telugu Association of
San Antonio (TASA)
P.O. Box. 781852
San Antonio, TX 78278